ప్రజాశక్తి

గురువారం 18 ఏప్రిల్ 2024 8 పేజీలు



కర్నూలు



నంద్యాల



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్

పాలకుల విధానాలను వివరించాలి

- సిపిఎం అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-గడివేముల

పదేళ్లలో పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని, పాణ్యం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్‌కుమార్ కోరారు. బుధవారం గడివేముల మండలంలోని అన్ని గ్రామాల సిపిఎం ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌తో పాటు వారు పాల్గొన్నారు. కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్ల నుండి రైతులు, కార్మికుల సమస్యలను గాలికి వదిలి కేవలం కార్పొరేట్ సంస్థల కోసం పని చేసిందన్నారను. ఆంధ్ర రాష్ట్రంలో ఉండే వైసిపి టిడిపిలు కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ వార్త 3లో

నేడు నోటిఫికేషన్

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- 25 వరకూ నామినేషన్లకు గడువు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. గురువారం నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ నెల 25 వరకూ నామినేషన్ల దాఖలుకు గడువుగా నిర్ణయించారు...

సాధారణ ఎన్నికలకు నోటిఫికేషన్ గురువారం విడుదల కానుంది. గురువారం ఉదయం 11 గంటలలోపు నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నారు. 11 గంటల నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు ఏప్రిల్ 25 చివరి తేదీగా నిర్ణయించారు. ఆ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నారు. అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 29గా ప్రకటించింది. ఎపిలో మే 13న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33,86,885 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 16,68,310, మహిళా ఓటర్లు 17,18,001 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ ఓటర్లు 574 మంది ఉన్నారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే పురుష ఓటర్ల కంటే 49,691 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 20,14,7954 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 9,94,885 మంది ఉండగా మహిళా ఓటర్లు 10,19,597 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ ఓటర్లు 312 మంది ఉన్నారు. అందులో 24,712 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 13,72,091 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 6,73,425 మంది ఉండగా, మహిళా ఓటర్లు 6,98,404 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 262 మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 24,979 మంది అధికంగా ఉన్నారు.

నియోజకవర్గాల వారీగా ఇలా..

కర్నూలు నియోజకవర్గంలో మొత్తం 2,70,942 మంది ఓటర్లున్నారు. పాణ్యం నియోజకవర్గంలో 3,22,494 మంది ఓటర్లున్నారు. పత్తికొండ నియోజక వర్గంలో 2,19,639 మంది ఓటర్లున్నారు. కోడుమూరు నియోజకవర్గంలో వార్త 3లో

గ్రామాల పేర్లు తెలియని వారు ఎలా అభివృద్ధి చేస్తారు



ప్రజాశక్తి - బేతంచెర్ల : నియోజకవర్గంలోని గ్రామాల పేర్లు తెలియని వారు అభివృద్ధి ఎలా చేస్తారని రాష్ట్ర ఆర్థిక మంత్రి, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం బేతంచెర్ల పట్టణంలో కర్నూలు రోడ్‌లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వార్త 6లో

వైభవంగా శ్రీరామ నవమి

కర్నూలు, నంద్యాల జిల్లాల్లో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా సాగాయి. సీతారాముల దేవాలయాల్లోనూ, ఆయా దేవాలయాల్లోనూ సీతారాముల కల్యాణం నిర్వహించారు.

వార్త 3లో



రాంబొట్ల దేవాలయచైర్మన్ నగరూరుదీప్తి ఆధ్వర్యంలో శ్రీరామనవమి

అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ కృష్ణ కాంత్

ప్రజాశక్తి - ఆదోని

నామినేషన్ల పర్వం నేటి నుంచి ప్రారంభమవుతుందని, ఆ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని కర్నూలు ఎస్పీ జి.కృష్ణ కాంత్ సూచించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఈవిఎం స్ట్రాంగ్ రూమ్‌లు, నామినేషన్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. బందోబస్తు, భద్రత ఏర్పాట్లపై ఆరా తీశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాల నిఘా, పోలీసు బలగాలతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటుహక్కు వినియోగించుకునేలా, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా, అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవాలని తెలిపారు. ఊరేగింపులకు అనుమతులు తప్పనిసరి అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే దారిలో బారికేడ్లు ఏర్పాటు చేశామని అధికారులు ఎస్పీకి వివరించారు. ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఆదోని డీఎస్పీ శివ నారాయణ స్వామి, ట్రెయినీ డీఎస్పీ వి.ధీరజ్, స్పెషల్ బ్రాంచి సిఐ శ్రీనివాస రెడ్డి, ఆదోని పట్టణ సిఐలు నిరంజన్ రెడ్డి, నరసింహ రాజు, తేజా మూర్తి, ఎస్ఐలు వేణుగోపాల రాజు, నరేంద్ర, శ్రీనివాసులు ఉన్నారు. **మంత్రాలయం** తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఏర్పాట్లను, ఎన్నికల సామగ్రి భద్ర పరచిన స్ట్రాంగ్ రూమ్‌ను ఎస్పీ కృష్ణ కాంత్ పరిశీలించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ, తహశీల్దార్ శ్రీధర్ మూర్తి, సిఐలు ఎరిషావలీ, వార్త 3లో



ఆదోనిలో సూచనలు చేస్తున్న ఎస్పీ కృష్ణ కాంత్

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

- సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. గురువారం నుండి నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకున్నామన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమాచార శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను కలెక్టర్ ప్రారంభించారు.. అనంతరం నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల సంసిద్ధత పై కలెక్టర్ మీడియాతో మాట్లాడారు.. ఈనెల 18న సార్వత్రిక ఎన్నికలు–2024కు సంబంధించి కర్నూలు పార్లమెంటు, కర్నూలు పార్లమెంటులో ఉండే 7 అసెంబ్లీ స్థానాలు, నంద్యాల పార్లమెంటులో భాగంగా ఉండే పాణ్యం నియోజకవర్గానికి కూడా నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. 18 నుంచి ఈనెల 25 వరకు ఉ.11గం.ల నుండి మ.3గం.ల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్లు ఆదివారం, ప్రభుత్వ సెలవు రోజుల్లో స్వీకరించే అవకాశం ఉండదన్నారు.. నామినేషన్లు వేసే వారు మధ్యాహ్నం 3 గంటల లోపు రావాలని, 3 గంటల తర్వాత క్యూ లైన్‌లో ఉండే వారికి టోకెన్స్ ఇచ్చి వారి నుండి నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. మధ్యాహ్నం 3 గంటల తర్వాత వస్తే నామినేషన్లు స్వీకరించబోమన్నారు. ఏప్రిల్ 25 నాటికి జిల్లాకు కేటాయించిన జనరల్ అబ్జర్వర్లు వస్తారని, వార్త 3లో



మీడియా సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్ సృజన

ఈ మస్యలు పరిష్కారం అయ్యేనా?


వైసిపిలో చేరుతున్న 50 వార్డు కార్పొరేటర్ ఆయన అనుచరులు

వైసిపి గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడాలి

కర్నూలు వైసిపి అభ్యర్థి ఇంతియాజ్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలోని 50వ వార్డు కార్పొరేటర్ ఎస్‌టి షేక్ అహ్మద్ అధ్యక్షతన కొట్టం శ్రీను వారి బృందం సుమారు 300 మంది మహిళా కార్యకర్తలతో టిడిపిని వీడి కర్నూలు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ సమక్షంలో బుధవారం పార్టీ కార్యాలయంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ, వైసిపిని అధికారం లోకి తీసుకు వచ్చి జగనన్నను ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. తాను జిల్లా కలెక్టర్ గా పనిచేసానని, ప్రతి పేదవాడి కష్టాలు తనకు తెలుసునని అన్నారు. జగనన్న ముఖ్య మంత్రి అయితే, తిరిగి సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని అన్నారు. తనను కూడా అధిక మెజారిటీ తో గెలిపిస్తే అహర్నిశలు అందుబాటులో ఉండి ప్రజలకు సేవచేస్తానని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి

కోడుమూరులో టిడిపి గెలుపు ఖాయం అభ్యర్థి బొగ్గుల దస్తగిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కోడుమూరు పట్టణంలో జరిగిన భారీ ర్యాలీతో టిడిపి విజయం ఖాయమని తేలిపోయిందని టిడిపి కోడుమూరు అభ్యర్థి బొగ్గుల దస్తగిరి అన్నారు. గురువారం ఆయటన కర్నూలు టిడిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమాశంలో మాట్లాడారు. సాక్షి యాజమాన్యం అసత్య వార్తలు ప్రచురిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడుమూరులో టిడిపి విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. మొన్న కొడుమూరు పట్టణంలో జరిగిన భారీ ర్యాలితో విజయం టిడిపిదే ఖాయమని తేలిపోయిందన్నారు. జీర్ణించుకోలేనీ వైసీపీ నాయకులు వారి కర పత్రమైన సాక్షి పత్రికలో అబద్ధపు ప్రకటనలు ఇస్తున్నారని వారిని ప్రజలు ఉరికించి కొట్టే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

కెఇ శ్యాం బాబు సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-వెల్దుర్తి

వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీరంగాపురం గ్రామనికి చెందిన 50 కుటుంబాలు టిడిపి మండల అధ్యక్షుడు బలరాం గౌడ్, టిడిపి సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ గౌడ్, బొమ్మిరెడ్డి పల్లె సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బుధవారం వెల్దుర్తి టిడిపి కార్యాలయంలో టిడిపిలో చేరారు. వారికి కెఇ.శ్యాంబాబు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సూదే పల్లి జయరాముడు, రామచంద్ర నాయుడు, బజారు, రాఘవేంద్ర గౌడ్, రాజు నాయక్ ,మరియు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండ్రేవులలో ఘనంగా జియారత్ ఉత్సవాలు

ప్రజాశక్తి-సి బెళగల్

మండలంలోని గుండ్రవులలో బడేశాఖాద్రి ఉరుసు సందర్భంగా పీఠాదిపతులు జియారత్ ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు దర్గాలో మొక్కులు తీర్చుకొని కిస్తీను అందుకున్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ఎస్ఐ తిమ్మారెడ్డి చర్యలు చేపట్టగా గ్రామంలో భక్తులకు, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా దృష్టి సారించారు.

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని రెండో వార్డులో సమస్యలు తిష్ట వేశాయి. ఎన్నికల హడావుడిలో అధికారులు ఉండడంతో పాతబస్తీలోని సమస్యలు ఎక్కడికక్కడ తిష్ట వేశాయి. ఎక్కడ చూసినా మురుగు కాలువలు పొంగి పొర్లుతున్నాయి. కాలువలు శుభ్రం చేసే నాథుడే లేడు. 15 రోజులకు ఒకసారి కాలువలు శుభ్రం చేస్తా ఉన్నారని అలాగే చెత్త కుప్పలు దర్శనం ఇస్తున్నాయి. అది పెద్ద మార్కెట్ ,పండ్ల మార్కెట్ ఉత్తరాది మఠం ముందు, గడియారం ఆసుపత్రి దగ్గర చెత్త కుప్పలు ఉన్నాయి. చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తడం లేదు. డాక్టర్ల కొరత వర్కర్ల కొరత ఉందని కారణంతో ఆ రకంగా కాలువలలో చెత్త తీయడం లేదంటున్నాన్నారు స్థానికులు. వర్మ కాంపౌండ్ దగ్గర గోడ కూలి ఒకతను చనిపోయినప్పటికీ ఇప్పటివరకు ఆ గోడ నిర్మించలేదు. వినాయక గుడి పక్కన ఉన్న కల్వర్టు మ్యాన్ హోల్ మూడుసార్లు గ్రిల్ పెట్టినప్పటికీ మళ్లీ మ్యాన్ హోల్ తెరుచుకోవడం వల్ల ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉంది.సవేరా హోటల్ పక్కన కూడా మురుగునీరు అజంతా హోటల్ వరకు ఎప్పుడు రోడ్డుపైన పారుతోంది. పాత జోగారావు జిరాక్స్ అంగడి పక్కన ఉన్న మ్యాన్ హోల్ పూడింది.ఇక్కడ కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీధులలో ఉండే స్థానిక సమస్యలు పరిష్కారం కోసం వైసిపి నాయకులు, అధికారులు ఎవరు కూడా పట్టించుకోవడంలేదు. రాజకీయ పదవుల ఎన్నికలలో మునిగి తలమునకలావుతున్నారు తప్ప ప్రజా సమస్యల పట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎండి. షరీఫ్

కర్నూలు నగరంలోని పాత బస్తీలో ఎక్కువ శాతం పేద ముస్లిములు జీవనం సాగిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదలు నివస్తున్నారు. చెత్త తొలగించేవారు లేరు. పర్యవేక్షకులు అసలే రావడం లేదు. పేరుకుపోయిన చెత్తను, మరుగు కాలువలు శుభ్రం చేసి దోమల అభివృద్ధి కాకుండా చూడాలి. ప్రతిరోజు చెత్తను తొలగించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలి. అధికారులు అశ్రద్ధ వహిస్తే నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా చేయాల్సి వస్తుందని చెప్పారు.

గడియారం ఆస్పత్రిలో వైద్య సిబ్బంది


రోడ్డుపై పారుతున్న నీటిని చూపుతున్న ఎస్ఎండి. షరీఫ్



మందులకొతర తీర్చాలి షేక్ ఖాజా పాషా-ఖల్లా వీధి

వార్డులలో చెత్త పేరుకు పోవడం కాలువల శుభ్రం చేయకపోవడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ఒకప్పుడు పేరు ప్రఖ్యాతులు గాంచిన గడియారం ఆసుపత్రి నగరంలో ఎక్కువ శాతం ఈ ఆసుపత్రిలోనే పురుడు పోసుకుని పెద్ద అయినటువంటి వారు ఎందరో ఉన్నారు. అధికారులు ఈ ప్రాంత వాసుల సమస్యలపై దృష్టి సారించి వైద్యులను సిబ్బందిని , మందులను వుంచి గడియారం ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకురావాలి.



శుభ్రతపై శ్రద్ధలేదు -షేక్షావలి- పండ్ల మార్కెట్

కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన సచివాల వ్యవస్థ ద్వారా ప్రజల నుండి చెత్త పన్ను వసూలు చేస్తున్న శ్రద్ధ, వీధుల్లో చెత్తను శుభ్రం చేయటంలో లేదు. చెత్త ఎక్కడికి అక్కడ పేరుకుపోయి దుర్వాసన పెద జల్లుతూ, కాలువలు శుభ్రం చేయక పొంగి పొర్లుతున్నా పట్టించుకోవడంలేదు. దీంతో దోమలు ఎక్కువ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టి చెత్తను శుభ్రం చేసి చెత్త లేని నగరంగా తీర్చిదిద్దాలి.

రూ.5లక్షల వెండి ఆభరణాలు విరాళం

ప్రజాశక్తి-మద్దికేర


వెండి ఆభరణాలు విరాళం ఇస్తున్న దృశ్యం

కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలతో పాటు అంగరంగ వైభవంగా కనుల పండుగగా సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన ర్చకులు మారుతి ప్రసాద్ స్వామి చేతుల మీదుగా నిర్వహించారు. ఇటుకల బట్టి కీర్తి పరశురామప్ప 2వ కుమారుడు లక్ష్మన్న ఈశ్వరి దంపతులు శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి మూలవిరాట్‌కు ఐదు లక్షలు విలువగల 5 కిలోల వెండి కవచాలు ఆభరణాలు ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతల తలారి పరశు రాముడు దంపతులకు ఇచ్చారు. అనంతరం తలారి పరుశురాముడు మాట్లాడుతూ ఈరోజు స్వామి అమ్మవారి సేవకు మంచిమనసుతో ముందుకు వచ్చిన ఈశ్వరి లక్ష్మన్న వారి కుటుంబ సభ్యులకు అందరికీ ఆ లక్ష్మీనారాయణ స్వామి దివ్య ఆశీస్సులు ఉంటాయనారు. ఆ దేవుని మనసారా ప్రార్థిస్తూ వారు చేసిన గొప్పసేవ అమోఘమైనదని అనునిత్యం ఆ దేవదేవుని సన్నిధానంలో ఉంటారని స్వచ్ఛందంగా ఆలయ అభివృద్ధి అన్నదానాలకు ఎవరు ముందుకు వచ్చి విరాళాల రూపంలో ధన ధాన్య వస్తువు రూపేన సహకారం అందించిన స్వీకరించి అందరిని అభివద్ధిలో భాగస్వాములు చేస్తామన్నారు. ఈరోజు సీతారామ కళ్యాణం మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తాదులు రావటం అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ రిటైర్డు తహశీల్దార్ వెంకటా చలపతి తేజ తలారి రాజశేఖర్ ఇంజనీర్ హనుమాన్ సేవా సమితి సభ్యులు ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు కసాపురం గ్రామస్తులు అన్నదాన సేవకులు మల్లికార్జునస్వామి,అనుమప్ప,సత్య,శివరత్న, మురళి, రాజశేఖర్, పెద్ద పాల్గొన్నారు.

నీటి సమస్య పట్టని అధికారులు...

ప్రజాశక్తి తుగ్గలి


ట్యాంకరుకు వంతులు పెట్టిన మహిళలు , గ్రామస్తులు

మండల కేంద్రమైన తుగ్గలి, జొన్నగిరి, దేశాయితండా, మారెళ్ళ,రాతన ఎస్‌సి కాలనీ తదితర గ్రామాలతో పాటు వివిధ గ్రామాలలో నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దేశాయ్ తండాలో ఒక పార్టీకి చెందిన నాయకుడు ఇప్పటికే ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా ప్రజలకు సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి ట్యాంకర్ రాకముందే మహిళలు పెద్ద ఎత్తున బిందెలను వంతులుగా పెడుతున్నారు. ప్రభుత్వం నీటి సమస్యను పరిష్కరించాలని అధికారుల దృష్టికి పలుమార్లు తెచ్చినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని ప్రజలు వారిపై మండిపడుతున్నారు. వేసవి దృష్ట్యా నీటి సమస్య తలెత్తడంతో కొన్ని గ్రామాలలో ప్రజలు నీటి కోసం తహతహలాడుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాలలో నీటి సమస్య తలెత్తడంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజలు దూర ప్రాంతాల నుండి మోటార్ సైకిల్ ద్వారా, ఎడ్ల బండ్ల ద్వారా నీటిని తెచ్చుకుంటున్నారు. గ్రామాల్లో నీటి సమస్య ఎక్కువగా ఉందని సిపిఎం ఆధ్వర్యంలో ఎంపిడిఒకు గత ఐదు రోజుల క్రితం వినత పత్రం ఇచ్చారు. ఆ సమస్య ఇంతవరకు పరిష్కారం కాలేదు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామాలలో నీటి కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎండాకాలంలో జాగ్రత్తలు అవసరం

వైద్యాధికారి డాక్టర్ జి.ప్రతిమ సూచనలు-సలహాలు

ప్రజాశక్తి-తుగ్గలి

ఎండతీవ్రత, వడగాలుల సమయంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తుగ్గలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ జి.ప్రతిమ సూచించారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎండతీవ్రత, వడగాలుల సమయంలో చేయవలసినవి, చేయకూడనివి వివరించారు.

చేయాల్సినవి : తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తల తిరుగుట, వాంతులు, ఇతర అనారోగ్య సమస్యలు ఏర్పడితే వడదెబ్బగా గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలి. నెత్తిన టోపీ పెట్టుకోవాలి లేదా రుమాలు కట్టుకోవాలి. తెలుపు రంగు గల కాటన్ వస్త్రాలను ధరించాలి. ఎండలో నుంచి వచ్చిన వెంటనే నీరుగానీ, నిమ్మరసంగానీ, కొబ్బరినీరుగానీ తాగాలి. వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రానిచో శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. ఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజ్, ఒఆర్ఎస్ కలిగిన నీటిని తాగించాలి.



చేయకూడనివి : బాలింతలు, చిన్నపిల్లలు, వయోవృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగవద్దు. మధ్యాహ్నం తర్వాత (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యకాలంలో) బయట ఎక్కువ శారీరక శ్రమతో కూడిన పనిని చేయకూడదు. ఎండలో నుంచి వచ్చిన వెంటనే తేనే వంటి తీపి పదార్థాలు తీసుకోకూడదు. సూర్యకిరణాలకు వడగాలికి గురికాకూడదు. ఎండలో గొడుగు లేకుండా తిరగరాదు. శీతల పానీయాలు, ఐస్ వంటివి తీసుకుంటే అనారోగ్యానికి గురవుతారు. ఈ సూచనలను తూచా తప్పకుండా పాటించాలని మండల ప్రజలకు వైద్య అధికారిని డాక్టర్ జి.ప్రతిమ సూచించారు.

నేడు నోటిఫికేషన్

మొదటి పేజీ తరువాయి...

మొత్తం 2,41,767 మంది ఓటర్లున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 2,43,067 మంది ఓటర్లున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 2,05,429 మంది ఓటర్లున్నారు. ఆదోని నియోజకవర్గంలో మొత్తం 2,57,529 మంది ఓటర్లున్నారు. ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 2,53,927 మంది ఓటర్లున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2,30,914 మంది ఓటర్లున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,93,962 మంది ఉన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో మొత్తం 2,16,559 మంది ఓటర్లున్నారు. నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,67,645 మంది ఓటర్లున్నారు. బనగాన పల్లె నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,38,900 మంది ఉన్నారు. డోన్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,24,111 మంది ఉన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

ప్రసాద్, ఎస్ఐ గోపినాథ్, ఎస్బి ఎస్ఐ వేణుగోపాల్ రాజు, ఇడిటి గురురాజరావు పాల్గొన్నారు. **ఆలూరు** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవిఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను ఎస్పీ కృష్ణకాంత్ పరిశీలించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో నామినేషన్ల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. కర్ణాటక నుంచి మద్యం రవాణా జరగకుండా కట్టడి చేశామని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు హెచ్చరించారు. ముందస్తుగా సమస్యాత్మక గ్రామాల్లో నేరచరిత్ర ఉన్న వారిపై బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఆర్ఓ రాము నాయక్, తహశీల్దార్ చంద్రశేఖర్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఓబులేసు పాల్గొన్నారు.



ఆలూరు తహశీల్దార్ కార్యాలయంలో పర్యవేక్షిస్తున్న ఎస్పీ కృష్ణకాంత్



శ్రీవిద్యారాజేశ్వర తీర్థులును సన్మానిస్తున్న పీఠాధిపతులు

శ్రీమఠంలో పలిమారు మఠం పీఠాధిపతి

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కర్ణాటక రాష్ట్రంలోని పలిమారు మఠం జూనియర్ పీఠాధిపతులు శ్రీవిద్యా రాజేశ్వర తీర్థులు దర్శించుకున్నారు. బుధవారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై శ్రీమఠం చేరుకున్న ఆయనకు శ్రీమఠం పండితులు, సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుబుధేంద్ర తీర్థులు ఆయనకు సంప్రదాయ పద్ధతిలో రాఘవేంద్రుని శేష వస్త్రం, ఫల మంత్రాక్షితలు, ప్రసాదాలు అందజేసి సన్మానించారు.

మూల రాములకు విశిష్ట పూజలు

శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా స్థానిక శ్రీమఠంలోని పూజా మందిరంలో మూల రాములు, జయరాములు, దిగ్విజయరాముల మూర్తులను స్వర్ణ పీఠంపై ఉంచి క్షీరాభిషేకం, పుష్పార్చనతో అర్చించి, మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకుని నైవేద్య సమర్పణతో మంగళ హారతులు ఇచ్చారు.

బాల్యవివాహాలు చట్టరిత్యా నేరం

పత్తికొండ అర్బన్ సిఐ మురళీమోహన్

ప్రజాశక్తి-పత్తికొండ



బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని పత్తికొండ అర్బన్ సిఐ మురళీమోహన్ తెలిపారు. బుధవారం పత్తికొండ పోలీస్ స్టేషన్లో పత్రికా విలేకరుల సమావేశంలో అర్బన్ సిఐ మురళీ మోహన్ మాట్లాడుతూ ఎస్‌సి రవి, సువర్ణ దంపతులు పందికోన గ్రామానికి చెందిన ఏకైక కుమార్తెను ఆస్పరి మండలం మొలగవల్లి కొట్టాల గ్రామానికి చెందిన ఎస్‌సి నానేపాటి కుమారుడు జయరాంకు ఇవ్వాలని నిశ్చయించుకున్నారు. పందికోన గ్రామానికి చెందిన బాలిక మైనర్ కస్తూరిబా బాయ్ దిశ డిప్యూటీ ఎస్ఇ రాజేంద్రప్రసాద్, ఆర్‌డిటి కోఆర్డినేటర్ రామేశ్వరి ఫిర్యాదు మేరకు బాలిక పెళ్లిని నిలిపివేసినట్లు తెలిపారు. బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారిపై సెక్షన్ 9, 10, 11 ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు.



కన్నుల పండుగగా శ్రీరామనవమి

ప్రజాక్తి- క్రిష్ణగిరి

క్రిష్ణగిరి మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు కన్నులు పండుగగా జరిగాయి. టి. గోకులపాడులో సర్పంచి చిన్న రామాంజనేయులు, భాస్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మరాజు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ భక్తులు పూజల్లో పాల్గొన్నారు. అనంతరం శ్రీరాములవారి పల్లకి సేవ చేస్తూ భాజ భజంత్రీలతో ఊరేగించారు.

వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు

సి బెళగల్ : మండలంలోని కొత్తకోట, ముడుమాల, పలదొడ్డి, బురాన్ దొడ్డి, గొల్లలదొడ్డి, మారందొడ్డి, బెళగల్, సంఘాల గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. సీతారాముల భక్తులు వధువు వరులుగా కూర్చొని కళ్యాణం అలరించారు. ఇక్కడే ఉచిత అన్నదానం చేపట్టి పల్లకిలో, ప్రబలలో ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి...

ఏప్రిల్ 25 నాటికి నామినేషన్లు స్వీకరించే ప్రక్రియ పూర్తయిన తర్వాత ఏప్రిల్ 26 వ తేదిన అబ్జర్వర్ల ఆధ్వర్యంలో సంబంధిత రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్క్రూటినీ చేస్తారన్నారు. నామినేషన్ ఉపసంహరణకు ఈనెల 29 వరకు సమయం ఉందన్నారు. నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ పూర్తయినప్పటి నుండి ప్రింటింగ్ చేయించడం, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయించడం, ఇవిఎంలు కమిషనింగ్ చేసుకోవడం, పిఒ, ఎపిఓ లకు మరొకసారి శిక్షణ తరగతులను నిర్వహించుకోవడం లాంటి కార్యక్రమాలను ప్రణాళిక రూపొంస్తామన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఆన్‌లైన్‌లో నామినేషన్లు సమర్పించే వెసులుబాటును ఎన్నికల కమిషన్ సువిధ పోర్టల్లో కల్పించిందని, ఆన్‌లైన్ నామినేషన్లు సమర్పించినప్పటికీ సంబంధిత పత్రాలను ఫిజికల్‌గా సంబంధిత నియోజకవర్గ ఆర్‌ఒలకు చివరి నామినేషన్ తేది నాటికి అందజేయాల్సి ఉంటుందని, సమర్పించని యెడల నామినేషన్‌గా పరిగణించబడదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ శాతాన్ని గతంలో కంటే ఎక్కువగా తీసుకొని వచ్చేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా గత ఎన్నికల్లో కర్నూలు, ఆదోని నియోజకవర్గాలలో పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదయిందని అందుకుగాను ఈ నియోజకవర్గాల మీద ప్రత్యేక దృష్టి సారించి ఏ పోలింగ్ కేంద్రంలో తక్కువ శాతం పోలింగ్ నమోదయిందో సంబంధిత పరిసరాలలో ఓటుహక్కుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అంతే కాకుండా వీడియో, నాటకాలు, పాటల రూపంలో స్వీప్ యాక్టివిటీ కార్యక్రమాలు నిర్వహించి కర్నూలు జిల్లాలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. సివిజిల్‌లో ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించడంలో గతంలో జిల్లా యావరేజ్ 64 శాతం ఉండేదని, ఇప్పుడు 89 శాతానికి పురోగతి తీసుకొని రావడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి ప్రవర్తనకు వ్యతిరేకంగా ప్రవర్తించిన 40 మంది వాలంటీర్లను తొలగించామన్నారు. 294 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు తాగునీరు, షెడ్, పిడబ్ల్యుడి ఓటర్లకు వీల్ చైర్లు ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు జయమ్మ, జిల్లా బిసి సంక్షేమ అధికారి, మీడియా నోడల్ అధికారి వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామ నవమి

- రాంబొట్ల దేవాలయంలో సీతారాముల కల్యాణం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు, నంద్యాల జిల్లాల పరిధిలో ఆయా దేవాలయాల్లో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కర్నూలు నగరంలోని పురాతనమైన రాంబొట్ల దేవాలయంలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. 18న ఉదయం సీతారాముల వారి పట్టాభిషేకం కార్యక్రమాలు ఉంటాయని రాంబొట్ల దేవాలయ చైర్మన్ నగరూరు దీప్తి, కార్పొరేటర్ నగరూరు శ్రీనివాసరావు తెలిపారు. రాంబట్ల దేవాలయంలో ఈ సందర్భంగా వడపప్పు పానకం పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ నగరూరు దీప్తి, కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాంబొట్ల దేవాలయ అభివద్ధి కొరకు ఏనలేని కృషి చేస్తున్నామన్నారు. దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యనిర్వాహకరణ అధికారి మల్లు వెంకట రెడ్డి, ఇఒ దినేష్, కృష్ణ కాంత్ శర్మ,, మల్లేష్, శారద, మహాలక్ష్మి పాల్గొన్నారు.

కర్నూలు అగ్రికల్చర్: శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ప్రధాన కళ్యాణకర్తలుగా రమేష్ బాబు ,నాగమణి , వెంకటేష్ తులసి , గోపాల్ శెట్టి ప్రతిభ తతరులు పాల్గొన్నారు. కళ్యాణంలో రామ నామ సంకీర్తన, నృత్యం, మాల మార్పిడి, అక్షతారోపణ కళ్యాణ అక్షంతలు స్వీకరించి అనంతరం అన్న వితరణ సేవలో పాల్గొని తీర్థ ప్రసాదాలు భక్తులు స్వీకరించారని మేనేజింగ్ ట్రస్టీ శివ రామకృష్ణ అన్నారు.

శ్రీరామ నవమిలో ఎమ్మెల్యే శ్రీదేవి

తుగ్గలి: మండల కేంద్రమైన తుగ్గలిలో పాటు రాతన, శభాష్‌పురం, పెండేకల్లు, రాంపల్లి గ్రామాలలో సీతారాముల, కల్యాణ, రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తుగ్గలిలో ఉదయం పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి ఆధ్వర్యంలో కలశ స్థాపన ఎం.ప్రతాపరెడ్డి ఇంటి నుండి బయలు దేరింది. 11 గంటలకు టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కెఇ. శ్యాంబాబు ఆధ్వర్యంలో తుగ్గలి నాగేంద్ర దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. సాయంత్రం 3 గంటలకు విఆర్ఒ కృష్ణారెడ్డి ఇంటినుండి కుంభోత్సవం అనంతరం సాయంత్రం 5గంటలకు రథోత్సవం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వమించారు.





కర్నూలు సూర్యదేవాలయంలో, - తుగ్గలిరామాయలంలో

పాలకుల విధానాలను వివరించాలి

మొదటి పేజీ తరువాయి...

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రైతులు, రైతు కూలీలకు, కార్మికులకు వ్యతిరేకంగా పెట్టే నల్ల చట్టాలకు మద్దతు తెలిపాయన్నారు. ప్రజల్లో కేంద్రంలోని బిజెపిపై రాష్ట్రంలోని వైసిపి, టిడిపిలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. పాలకులు తెస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలపై చేస్తున్న సిపిఎం ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పాణ్యం సిపిఎం అభ్యర్థి గౌస్‌దేశాయ్‌ని గెలిపించాలని కోరారు. గడివేముల మండలంలోని అలగనూరు రిజర్వాయర్, వెలగమాన్ డ్యామ్ ఫీడర్ కాలువను అసెంబ్లీలో లేవనెత్తాలంటే మనలాంటి ఉద్యమకారులు అసెంబ్లీలో ఉండాలన్నారు. పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్లి విరించాలన్నారు. నంద్యాల జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏసురత్నం, ఎ.నాగరాజు, నాయకులు రత్నమయ్య, ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి రణధీర్, నవీన్ నంద్యాల మండల కార్యదర్శి నరసింహా, సిఐటియు నాయకులు లక్ష్మణ్ , గడివేముల మండల సిపిఎం ముఖ్య నాయకులు చాలు, నాగన్న, జాకీర్, సోమన్న ఆటో కార్మికులు రాజు, సామన్న, వలి, గని సిపిఎం నాయకులు రాఘవేంద్ర, వెంకట్రాముడు గడిగరేవుల గ్రామ సిపిఎం నాయకులు వెంకటయ్య తిమ్మయ్య దిబ్బన్న , హమాలి నాయకులు చిన్నన్న, మహేంద్ర మండలంలోని అన్ని గ్రామాల సిపిఎం నాయకులు, సిఐటియు నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి : ఎస్ఐ

ప్రజాశక్తి - మహానంది

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని మహానంది ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. బుధవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లి, గాజులపల్లె గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కవాతు నిర్వహించామన్నారు. ఎన్నికలలో గొడవలు సృష్టించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్, కేంద్ర బలగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం, డబ్బు తరలిస్తే కఠిన చర్యలు : రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనుమతి లేకుండా మద్యం, డబ్బు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహానంది ఎస్ఐ నాగేంద్రప్రసాద్ హెచ్చరించారు. మహానంది మండలం గాజులపల్లి గ్రామ పరిధిలోని అంజనేయ పురం చెక్ పోస్ట్ వద్ద కేంద్ర బలగాల పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్సై నాగేంద్రప్రసాద్ వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వాహనలు క్షుణ్ణంగా పరిశీలించి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లుగా తెలిపారు. నగదు తీసుకెళ్తే సంబంధిత పత్రాలను తమతో ఉంచుకోవాలని, రూ. 50 వేల నగదు మించి ఉంటే వాటికి ఆధారాలు చూపించాలని, ఆ నగదుకు ఆధారాలు చూపించకపోతే నగదును సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మహానంది పోలీస్ సిబ్బంది శేఖర్, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, రసూల్, కేంద్ర బలగాల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గాజులపల్లి గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు



బాధితుడికి ఆర్థికసాయం చేస్తున్న ఉపసర్పంచి బండి మౌళీశ్వర రెడ్డి

బాధితుడికి ఉప సర్పంచి ఆర్థికసాయం

ప్రజాశక్తి - బనగానపల్లె : మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన పైఇంటి చిన్నస్వామి కుమారుడు పైఇంటి మల్లికి ఆ గ్రామ ఉప సర్పంచి బండి మౌలీశ్వరరెడ్డి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. మల్లి విద్యుత్ షాక్ తగిలి గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఉప సర్పంచి ఆర్థికసాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని హామీనిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బోరెడ్డి మల్లేశ్వర రెడ్డి, సోమన్న గారి మహేశ్వర్ రెడ్డి, నంద్యాల నాగేశ్వర రెడ్డి, పుట్లూరు చంద్రహాస్ రెడ్డి, యామ విశ్వనాథరెడ్డి, బండి సంతోష్ రెడ్డి, యామ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



ప్రతిపక్షాలు చేసే విమర్శలకు జరగబోయో ఎన్నికల్లో ప్రజలే సమాధానం చెబుతారని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయనను కలిసిన ప్రతినిది బృందంతో ఇష్టా గోష్టి మాట్లాడారు. ఏపీలో మళ్లీ వైసీపీనే అధికారం చేపడుతుందని, రెండోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే వైసీపీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాబోతున్నారని చెప్పారు. ఫ్యాన్ ప్రభంజనం ముందు కూటములు తట్టుకోలేవన్నారు. నంద్యాలలో అభివద్ధి జరిగిందంటే అది వైసీపీ హయాంలోనేనన్నారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే గడప గడపకు పేరుతో అన్ని కుటుంబాలను కలుసుకున్నామని, ఎన్నికల్లో భాగంగా ఇప్పటికే 50 శాతం ప్రచారం పూర్తి చేసినట్లు వెల్లడించారు. మళ్లీ నంద్యాలలో శిల్పా కుటుంబమే గెలువబోతుందని, వైసీపీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

సంజామలలో నీటికి కటకట

ప్రజాశక్తి - సంజామల : సంజామల మండల కేంద్రంలో నీటి ఎద్దడి నెలకొంది. నెలరోజుల నుండి నీటికి చాలా ఇబ్బందిగా ఉందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. సంజమాలకు దగ్గరలో ఉన్న పాలేరు వాగులో నీరు లేకపోవడంతో నీరు రావడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. పాలేరు వాగు నుంచి పైపులైన్ ద్వారా గ్రామానికి నీటిని సరఫరా చేసేవారు. ఇప్పుడు నీరు లేకపోవడంతో నెల రోజుల నుంచి కనీస అవసరాలకు వాడుకోవడానికి ఇబ్బందిగా మారిందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. నీటి సమస్యను అధికారులకు, నాయకులకు చెప్పినా పట్టించుకోవడం లేదంటున్నారు. గ్రామంలో బోర్లు ఉన్నా కొన్ని మాత్రమే పని చేస్తున్నాయి. మరికొన్ని చెడిపోయాయి. చెడిపోయిన వాటికి మరమ్మతులు చేయాలని చెప్పినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వేసవికాలం కావడంతో నీటి సమస్య తీవ్రంగా ఉంది. బోరు నీటిని వాడుకోవడానికి గంటల తరబడి నిలబడి తెచ్చుకుంటున్నామని మహిళలు సుబ్బమ్మ, రామక్క, సంజమ్మ తదితరులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



బోరు వద్ద నిలబడి నీటిని పట్టుకుంటున్న ప్రజలు

సామాజిక న్యాయానికి పెద్దపీట

- సమాజ్‌వాది నంద్యాల ఎంపీ అభ్యర్థి పాండురంగ యాదవ్

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రాబోయే ఎన్నికల్లో సమాజ్‌వాది పార్టీ పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాలో సామాజిక న్యాయానికి పెద్ద పీట వేసిందని నంద్యాల ఎంపీ అభ్యర్థి పాండురంగ యాదవ్ పేర్కొన్నారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో నాలుగు అసెంబ్లీ స్థానాలకు తొలి జాబితాలో నందికొట్కూర్ నుండి నక్క రాజేష్, శ్రీశైలం నుండి ఎనకండ్ల మధు, నంద్యాల నుండి షేక్ ఫరీదాబి, పాణ్యం నుండి పెరుగు శివకృష్ణ యాదవ్‌లను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నుండి జనరల్ స్థానంలో ఎస్సీలకు అవకాశం ఇచ్చిన ఘనత సమాజ్వాది పార్టీకి దక్కిందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. 38 స్థానాల తొలి జాబితాలో ఎస్సీలకు 14 స్థానాలు, బీసీలకు 13, మైనారిటీలకు ఐదు చోట్ల అవకాశం ఇచ్చిందని చెప్పారు. ఇంతటి సామాజిక న్యాయం చేసే సత్తా టిడిపి, వైసిపిలకు ఎందుకు లేదని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో సమాజ్వాది పార్టీని ప్రజలు ఆదరిస్తే కచ్చితంగా రాష్ట్రంలో అసమానతలు రూపుమాపడానికి పార్టీ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిద్ధపు పాండురంగ యాదవ్‌ను, పెరుగు శివకృష్ణ యాదవ్‌ను ఎనకండ్ల మధు, నక్క రాజేష్, షేక్ ఫరిదాబి ధన్యవాదాలు తెలిపి మహానందీశ్వరుని ప్రసాదాలు అందజేశారు. వచ్చే ఎన్నికల్లో సమాజ్ వాధి పార్టీ జెండాను నంద్యాల జిల్లా అంతటా రెపరెపలాడించే బాధ్యతలో తాము ఉంటామని జాబితాలో స్థానం లభించిన అభ్యర్థులు ధీమా వ్యక్తం చేశారు.





ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాగిని రవి సింగారెడ్డి

ఎన్ని కూటములతో వచ్చిన వైసిపిదే విజయం

- నాగిని రవి సింగారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్ : ఎన్ని కూటములతో వచ్చిన నంద్యాలలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని నాగిని రవి సింగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డ్ ఇస్లాం పేటలో కౌన్సిలర్ శేగు అనురాధ, జెసిఎస్ కన్వీనర్ దాల్మిల్ అమీర్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి కౌన్సిలర్ నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో గత ఐదు సంవత్సరాల్లో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అనుకున్న దానికన్నా పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు అందించారని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి నంద్యాల ఎమ్మెల్యే, ఎంపీ వైసీపీ అభ్యర్థులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పోచా బ్రహ్మానంద రెడ్డిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జ భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య గౌడు, పుల్లమ్మ, వైసీపీ నాయకులు వెంగల్ రెడ్డి, బషీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాడు కోడికత్తి.. నేడు గులకరాయి డ్రామా : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు కోడి కత్తి డ్రామా నేడు గులకరాయ డ్రామా ఆడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, టిడిపి బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని పంచముపేటలో టిడిపి ఆధ్వర్యంలో ప్రజాగళం కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ టిడిపికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు రాగానే జగన్ రెడ్డి ముఠా ఓట్ల కోసం సింపతీ డ్రామాలు మొదలుపెడుతున్నాయని అన్నారు. నాడు కోడికత్తి, గొడ్డలి వేటు కుట్ర, నేడు పింఛన్‌దారులతో శవ రాజకీయం, గులకరాయి దాడి అంటూ జగన్ రెడ్డి ఆడుతన్న డ్రామాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి రాజకీయ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టి, ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచి బురానుద్దీన్, పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, వార్డు మెంబర్లు లాయర్ నాగేంద్ర రెడ్డి, టిప్ టాప్ కలాం, రజాక్, నాయకులు రాయలసీమ సలాం, అల్తా హుస్సేన్, ఖాదర్ భాషా, సయ్యద్ హుస్సేన్, మహమ్మద్ హుస్సేన్, కార్పెంటర్ షబ్బీర్, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

వైసిపి నాయకులు జనసేనలో చేరిక

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన పెనుగొండ హుస్సేనయ్య, నరసింహుడు, ఓబులేసు, పి దస్తగిరి, చిన్న వీరన్న, ఈశ్వరయ్యలతో పాటు మరో 15 కుటుంబాల వారు వైసిపిని వీడి జనసేన పార్టీలో చేరారు. బుధవారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో తాలూకా ఇన్‌ఛార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల బ్రదర్స్ సమక్షంలో జనసేనలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ తాలూకా అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి, ఇరిగెల విశ్వనాథ రెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డి, ఇరిగెల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిరివెళ్లలో వైసిపిని వీడి జనసేనలో చేరిక : సిరివెళ్ల మండల కేంద్రంలో జనసేన మండల కన్వీనర్ పసుల నరేంద్ర ఆధ్వర్యంలో, మండల ఇన్చార్జ్ ఇరిగెల ప్రతాపరెడ్డి సమక్షంలో దాదాపు 50 కుటుంబాలు వైసీపీని వీడి జనసేన పార్టీలోకి చేరారు. సిరివెళ్లకి చెందిన సాయి, మౌలాలి, రామయ్య, బ్రహ్మం, ప్రసాద్, సంజీవ, నరసింహ, ఐలూరు మౌళి, కళ్యాణ్, రాజేష్, రామ సుబ్బయ్య, జానీ, సాయి మరియు వారి అనుచర వర్గం సుమారు 50 కుటుంబాల వారికి ప్రతాప్ రెడ్డి జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరిగెల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి- జనసేన-బిజెపి కూటమి రాబోయే ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 18న ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియ, జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లా రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి తదితర కూటమి సభ్యులందరూ కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారని, కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు. సమావేశంలో ఉమ్మడి కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలమూరు గౌస్, పెసరాయి చాంద్ భాషా, పటాన్ ఇబ్రహీం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఇరిగెల సోదరుల ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన వైసిపి నాయకులు

చలివేంద్రం సరే..! నీరేది..?


సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రం

ప్రజాశక్తి - ఆదోని

ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూనే ఉంది. బయటకు రావాలంటేనే ప్రజలు హడలెత్తు పోవాల్సిన పరిస్థితి ఉంది. ఆదోని పట్టణంలో మంగళవారం 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. రోడ్ల వెంట నడుచుకుంటే వెళ్లేవారు ఎండ వేడికి తట్టుకోలేక విలవిల్లాడాల్సిన పరిస్థితి నెలకొంది. అలాంటి పరిస్థితుల్లో తాగునీరు అవసరత ఎందో ఉంది. ప్రజల దాహార్తి తీర్చేందుకు ఆదోని మున్సిపాలిటీ పరిధిలో జన సంచారం ఉండే చోట చలివేంద్రాలు ఏర్పాటు చేశారు.

నీరెక్కడ..?

పట్టణంలోని మున్సిపల్ రోడ్డు, పెద్ద మార్కెట్, పండిట్ నెహ్రూ రోడ్డు, సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. అక్కడ పందిరి వేసి డ్రమ్ములు ఉంచారు. ప్రారంభంలో మాత్రం డ్రమ్ముల్లో నీరు సమృద్ధి నిల్వ ఉంచారు. రానురాను వాటి బాగోగులు కూడా పట్టించుకోని పరిస్థితుల్లో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు. రోజూ ఉదయం ట్యాంకర్ల ద్వారా చలివేంద్రాల్లోని డ్రమ్ముల్లో నీటిని నింపాల్సి ఉంది. చలివేంద్రాల వద్ద పారిశుధ్య పనులు కూడా చేయించాల్సి ఉంది. కొందరి అలసత్వం వల్ల చలివేంద్రాల్లో నీరు లేకపోవడంతో అలంకారప్రాయంగా మిగిలాయి. సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో ఇటీవలే చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ద్వారా తహశీల్దార్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, కోర్టు పని మీద వచ్చిన వారి దాహార్తి తీర్చుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. నీరు తాగాలని అక్కడికి వచ్చిన వారికి ఖాళీ డ్రమ్ములు దర్శనం ఇవ్వడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు. నీళ్లు లేని డ్రమ్ములు దర్శన మిస్తుండడంతో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండ గట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలే వేసవి, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నీటి కోసం అల్లాడాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. అలంకార ప్రాయం కాకుండా నీరు నిల్వ ఉంచి చలివేంద్రాల బాగోగులు చూసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

చలివేంద్రాలను పర్యవేక్షిస్తాం

పట్టణంలో జనం రద్దీగా ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేశాం. రోజూ ఉదయం ట్యాంకర్ల ద్వారా నీటిని నింపిస్తున్నాం. సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నీటిని ఎందుకు నింపలేదా అని ఆరా తీస్తాం. మరోసారి ఇలా జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. రోజూ చలివేంద్రాలను పర్యవేక్షించి, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తాం. అవసరమైతే మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం.

- రాజశేఖర్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్.

రోజూ నీటిని నింపాలి

పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు గ్రామాల నుంచి జనం వస్తున్నారు. పోలీసు స్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, కోర్టు పని మీద వచ్చేవారు ఎక్కువగానే ఉంటున్నారు. దాహమేస్తే హోటళ్ల చుట్టూ తిరగాలి. అక్కడ కూడా టీ తాగితేనే నీరు ఇస్తున్నారు. డబ్బు లేని వారి పరిస్థితి అధికారులు గ్రహించాలి. జనం అవసరతను గ్రహించి మరికొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి. చలివేంద్రాల్లో అవసరం మేరకు నీటిని నింపాలి. డివిజన్ అధికారులు ఉండే కార్యాలయం ముందే చలివేంద్రం పరిస్థితి ఇలా ఉంటే వేరే చోట ఎలా ఉంటుందో గ్రహించాల్సిన పరిస్థితి ఉంది.

- వీరారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు.

రాజ్యాంగాన్ని మార్చడం ఎవరి తరం కాదు

- అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి

- దళిత నేతలు వెల్లడి

ప్రజాశక్తి - పెద్దకడబూరు

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చడం ఎవరి తరమూ కాదని, మార్చే ప్రయత్నం చేస్తే వారికి రాజకీయ పుట్టగతులుండవని నాయకులు హెచ్చరించారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తామంటున్న ప్రధాని మోడీ రాజ్యాంగాన్ని మారుస్తామని వ్యాఖ్యానించిన వ్యక్తిపై 'దేశ ద్రోహం' కింద ఎందుకు చర్యలు తీసుకోలేదో ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని నిలదీశారు. బుధవారం మండలంలోని కంబదహాల్‌లో రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేపట్టారు. ఈ సభకు గ్రామ దళిత నాయకులు ఆనందరాజు అధ్యక్షత వహించారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ లూర్తయ్య, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం, ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, నియోజకవర్గ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ ఛైర్మన్ కదిరికోట ఆదెన్న మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అంబేద్కర్ రాజ్యాంగ రచనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రతి పౌరుడికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వంకు పునాదులు వేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు.


అభివాదం చేస్తున్న నాయకులు

ప్రపంచ మేధావి అంబేద్కర్

ప్రపంచ మేధావుల్లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఒకరని వైసిపి యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, టిడిపి యువనేత రామకృష్ణారెడ్డి, ఎపియుడబ్ల్యుజె తాలూకా ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య, జిల్లా మాజీ నాయకులు భీమన్న, మండల గౌరవాధ్యక్షులు గురుస్వామి, మండల కార్యదర్శి రామన్న, మండల కోశాధికారి ఎంసి.చిన్న నారాయణ తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు గ్రామ దళిత నాయకులు ఆంజనేయులు ఆధ్వర్యంలో నాలుగో మైలు రాయి వద్ద నుంచి కంబదహాల్ గ్రామ పురవీధుల గుండా అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం గ్రామస్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ నాయకులు రాజు, లెక్చరర్స్ రుక్మాన్, రంగస్వామి, మద్దిలేటి, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, కెవిపిఎస్ నాయకులు కనకవీడు రాజు, సోగనూరు ఆనందరావు, సుమాల ఆంథోని, కలుగొట్ల రాజా రమేష్, చిన్నప్ప, తిమ్మన్న, గుంటప్ప, జైపాల్, డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కరుణాకర్, రైతుకూలీ సంఘం కార్యదర్శి ఎస్.రాజు, ఆదోని జై భీమ్ యూత్ సభ్యులు సురేష్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నాయకులు

జగన్‌కే పట్టం కట్టండి

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజాసంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలని వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక కోరారు. బుధవారం పట్టణంలోని 12వ వార్డులో బుట్టా రేణుక, రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ వై.రుద్ర గౌడ్, బుట్టా శివ నీలకంఠ, వార్డు ఇన్‌ఛార్జీ షాబుద్దీన్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అశేష ప్రజాదరణతో ముఖ్యమంత్రి అయిన జగన్ ఇచ్చిన మాట మేరకు అనేక పథకాలు అమలు చేసి ప్రజా సంక్షేమానికి బాటలు వేశారని తెలిపారు. జగన్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని, ఈ ఎన్నికల్లో ఆయనను ఆదరిస్తారని పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా ప్రజలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ ఛైర్మన్ బుట్టా శారద, రాష్ట్ర షాప్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాచాని వెంకటేష్, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యక్షులు రియాజ్ అహ్మద్, అధికార ప్రతినిధి సునీల్, కౌన్సిలర్లు ఇషాక్, వాహీద్, అమానుల్లా, సుధాకర్, కోఆప్షన్ సభ్యులు అబ్రార్, గట్టు ఖాజా, ఇన్‌ఛార్జీలు ప్రతాప్ రెడ్డి, వార్డు నాయకులు తెలుగు రాముడు, నరేష్, ఎం.వెంకటేష్, ఎల్లప్ప, వెంకటేశులు, ఓబులేసు, నరసింహులు, కుమార్, రజాక్, వడ్డే రంగన్న, టౌన్ బ్యాంకు ఛైర్మన్ బిఎన్.నాగరాజ్, డిష్ రఫీ, మాధవ్ స్వామి, యు.రమేష్, ఇంద్రసేనారెడ్డి, డీలర్ ఖాజా, ఖిబులా రహమతుల్లా, ఖిబులా హుస్సేన్, టికె.గౌస్, ఫక్రుద్దీన్, జిల్లా ప్రచార కార్యదర్శి షేక్ చాంద్ బాషా, సలీమ్, గౌస్, హనీఫ్, కలాం, యూసుఫ్, కడివెళ్ల ఉరుకుంద గౌడ్, మాచాని రఘు, మాచాని సోమేష్, రఘువీరా, గురవయ్య, మహబూబ్, రాము, బాషా, పల్లవి రాజశేఖర్, పట్టణ కార్యదర్శి దొరబాబు, బుట్టా యూత్ నాయకులు ఫయాజ్, ఉబేద్, వైసిపి విద్యార్థి విభాగం జిలా కార్యదర్శి సోమేష్ పాల్గొన్నారు.

నేడు నామినేషన్

గురువారం ఉదయం 9.30 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తెలిపారు. అందరూ వైసిపి కార్యాలయం వద్దకొచ్చి ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.


ప్రచారం నిర్వహిస్తున్న బుట్టా రేణుక

నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

- అభ్యర్థితోపాటు నలుగురికి మాత్రమే అనుమతి

- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లూ చేశామని ఆదోని సబ్ కలెక్టర్, ఎన్నికల అధికారి శివ నారాయణ శర్మ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల నామినేషన్ పత్రాల సమర్పణ కోసం అభ్యర్థితో పాటు నలుగురికి మాత్రమే నామినేషన్ల స్వీకరణ కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్ల స్వీకరణకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లూ సిద్ధం చేశారన్నారు. ఆదోని రైల్వే స్టేషన్ రోడ్డులోని స్టేట్ బ్యాంకు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యాలయానికి 100 మీటర్ల వరకు బారికేడ్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇతర వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు చేపట్టామన్నారు. ఆ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలూ జరగకుండా పోలీసు బలగాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. నేటి నుంచి 25 వరకు రోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు.

నేడు నామినేషన్ దాఖలు

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి జయనాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



నేడు ఉదయం 10 నుంచి 10.30 గంటల మధ్యలో ఇందిరా నగర్ వెంకటేశ్వర స్వామి గుడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ వేయనున్నట్లు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత నాయకులు, మైనార్టీ సోదరులు, మహిళలు, రైతులు, ఎన్‌టిఆర్, బాలకృష్ణ అభిమానులు, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- గుమ్మనూరు చేసిన అభివృద్ధి శూన్యం

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి

ప్రజాశక్తి - దేవనకొండ

గ్రామాల్లో తాగునీటి వసతి కల్పన, రోడ్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వైసిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి తెలిపారు. బుధవారం దేవనకొండలో ప్రచార రథంపై ప్రధాన రహదారుల గుండా వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఆలూరు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, బళ్లారి డిప్యూటీ మేయర్ శశికళతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర కార్మిక మంత్రి గుమ్మనూరు జయరామ్ మండల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని తెలిపారు. ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య మాట్లాడుతూ... వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు పచ్చ చొక్కాలకు పరిమితమవుతాయని తెలిపారు. జడ్‌పిటిసి కిట్టు, మండల కన్వీనర్ తపాలా శ్రీనివాసులు, వైసిపి మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, లుముంబా, నిజాలు రెడ్డి, నారాయణరెడ్డి, దివాకర్ నాయుడు, నాయకులు టోపీ యూసుఫ్, జుబేర్, మద్దిలేటి, కబీర్, పెనుమాడ రామాంజనేయులు, రాజశేఖర్ పాల్గొన్నారు.


ప్రచార రథంపై మాట్లాడుతున్న విరుపాక్షి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

కాంగ్రెస్‌తోనే ఎపికి న్యాయం : ఆర్థర్

ప్రజాశక్తి - పాములపాడు

కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్కు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే, నందికొట్కూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ అన్నారు బుధవారం పాములపాడు మండల కేంద్రంలోని సిపిఎంకార్యాలయంలో వామపక్షాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి సామన్న అధ్యక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎపికి ప్రత్యేక హెూదా వస్తుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ యువజన నాయకులు నాగమధు యాదవ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రమణారెడ్డి, రామసుబ్బయ్య, వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు వెంకటేశ్వరరావు, బాలయ్య, ఎస్ఆర్ రమణ, ఎంసీ నారాయణ, జగన్నాథరావు, ఏసేపు, బాల యేసు, రమణమ్మ, రంగస్వామి, బ్రహ్మయ్య ఆనంద్ గౌడ్, శ్రీనివాసులు, ఆంజనేయులు పాల్గొన్నారు. **10 కుటుంబాలు కాంగ్రెస్‌లోకి చేరిక :** ఎమ్మెల్యే ఆర్థర్ సమక్షంలో పాములపాడు గ్రామానికి చెందిన మహబూ బ్బాషా ఆశిక్, బాష, జాకీర్, అన్వర్ బాషతో పాటు పది కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పుకొని చేరాయి.

సంగమేశ్వరుని సన్నిధిలో ఆర్‌డిఒ దాస్

ప్రజాశక్తి - కొత్తపల్లి



పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న ఆర్డీవో

సప్తనదుల సంగమ తీరంలో వెలసిన ప్రాచీన పుణ్యక్షేత్రమైన సంగమేశ్వ రాలయాన్ని బుధవారం ఆత్మకూరు ఆర్డీఓ దాస్ దర్శించుకు న్నారు. బుధవారం కొత్తపల్లి మండ లంలోని సంఘమేశ్వర క్షేత్రం చేరుకొని ఆలయంలో పూజలు చేసుకొన్నారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతా లను, కృష్ణానదీ పరిసరప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం కొలను భారతి దేవి ఆలయాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. తహసీల్దార్ తిరుపతయ్య, వీఆర్వోలు మౌలాలి, వేణుగోపాల్, పలువురు ఉన్నారు.

శ్రీరామ నవమి వేడుకల్లో ధార సుధీర్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

మండలంలోని మల్యాల గ్రామం నందు నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ధార సుధీర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు కుమారి శ్రీను, జెసిఎస్ మండల కన్వీనర్ ఓంకార్ రెడ్డి, సాములు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనుమూరులో జయహో బిసి

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని కనుమూరు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి జయ సూర్య, టిడిపి నాయకుల మాంద్ర రాలింగారెడ్డి, టిడిపి మండల కన్వీనర్ ఖాతా రమేష్ రెడ్డి మాట్లాడుతూ మిడ్తూర్ మండలానికి సాగు, తాగునీరు అందిస్తామని అన్నారు. అనంతరం కనుమూరుగ్రామంలో నూతనంగా టిడిపి కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. మాజీ ఎంపిటీసీ సుబ్బన్న తన అనుచరులతో వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన టిడిపి కార్యాలయం ప్రారంభిస్తున్న నాయకులు

ప్రజలకు వైసిపి చేసేందేమీ లేదు

మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

ప్రజాశక్తి- చాగలమర్రి

ఆళ్లగడ్డ ప్రజాప్రతినిధులు జేబులు నింపుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మాజీమంత్రి

విమర్శించారు. బుధవారం చాగలమరిలోని కోట గడ్డ కాలనీలో ఇంటి ఇంటికి వెళ్లి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు అవగాహన చేస్తూ సైకిల్ గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి వేయించండి అంటూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అఖిలప్రియను టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వలి, వార్డుసభ్యురాలు కాలేగాల బీబీ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గజ మాలలతో మాజీ మంత్రినిఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ భాష,టిడిపి నాయకులు కొలిమి హుస్సేన్ వల్లి, కొలిమిషరీఫ్ , వార్డు సభ్యురాలు కాలేగల బీబీ, మద్దూరు మాబూలాల్, తదితరులు పాల్గొన్నారు. **ఎంపీటీసీ ఇంచార్జ్ జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో** చాగలమర్రిలోని



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న గిత్త జయ సూర్య

221,222 బూతులలో టిడిపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. **నందికొట్కూరు టౌన్ :** సిఎస్ఐ పాలెంలో అయ్యారాజు, జయన్న, ఎర్రన్న, రవి ఆధ్వర్యంలో టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య డోర్ టు డోర్ తిరిగి గిత్త జయసూర్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల పేర్లు తెలియని వారు ఎలా అభివృద్ధి చేస్తారు ?

- బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - బేతంచెర్ల

నియోజకవర్గంలోని గ్రామాల పేర్లు తెలియని వారు అభివృద్ధి ఎలా చేస్తారని రాష్ట్ర ఆర్థిక మంత్రి, డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం బేతంచెర్ల పట్టణంలో కర్నూల్ రోడ్‌లోని సాయిబాబా ఫంక్షన్ హాల్ నందు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, బుగ్గన అర్జున్ రెడ్డి మాట్లాడారు. రాజకీయాల్లోకి ఎప్పుడొచ్చామన్నది కాదు అభివృద్ధి ఇంత కొద్ది కాలంలో ఎవరు ఎంత చేశారనేది ముఖ్యమని అన్నారు. కోట్ల జయ సూర్య



మాట్లాడుతున్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రకాష్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పగలిగే దమ్ము ధైర్యం ఉందా అని వారు ప్రశ్నించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆరో సుధారాణి

నామినేషన్‌కు అన్ని ఏర్పాట్లు : ఆర్ఒ

ప్రజాశక్తి - ఆత్మకూర్

నేటి నుండి శ్రీశైల నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియలు ప్రారంభమవుతు న్నాయని నామినేషన్ పక్కనే కావాల్సిన చర్యలను చేపట్టామని శ్రీశైల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుధారాణి తెలిపారు. బుధవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ ఉదయం 11 నుండి సాయంత్రం 3 గంటల వరకు కొనసాగుతుందని, నామినేషన్ ప్రక్రియ ముగించేంతవరకు రాజకీయ పార్టీలు చేపట్టబోయే ర్యాలీలు మీటింగులు ఇలాంటి కార్యక్రమాలకు నాలుగు గంటలు ముందుగానే అనుమతి తీసుకో వాలన్నారు. నామినేషన్ వేసే కార్యాలయానికి 100 మీటర్ల దూరం వరకు అభ్యర్థులకు అనుమతి ఉంటుందని అక్కడి నుండి అభ్యర్థితో సహా మరో నలుగురు కలిసి రావచ్చును అన్నారు. గురువారం నాడు వైసిపి, టిడిపి అభ్యర్థులు నామినేషన్లు వేసేం దుకు అనుమతులు తీసుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ మధ్యాహ్నం ఒంటిగంట నుండి రెండున్నర గంటల లోపు నామినేషన్ వేయనున్నారు. వైసిపి పార్టీకి చెందిన అభ్యర్థులు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12:30 లోపు తమ నామినేషన్ పత్రాలను అందించనున్నట్లు ఆమె తెలిపారు. శ్రీశైలం నియోజవర్గంలో మొత్తం 226 పోలింగ్ బూతులు ఉండగా ఇందులో 29 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకంగా ఉన్నావని వాటి వద్ద పోలీస్ బందోబస్తుని మరింత పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తామన్నారు.

వైసిపి నుండి టిడిపిలో చేరిక



టిడిపిలో చేరుతున్న వైసిపి మూడవ వార్డు కౌన్సిలర్ మీరు యూనిస్

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూర్ పట్టణంలోని మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు వైసిపి కార్యకర్తలు ఆ పార్టీని వీడి బుధవారం నాడు తెలుగుదేశం పార్టీలో మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీ కండువాలు కప్పి బుడ్డా రాజశేఖర్ రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు కౌన్సిలర్ మీరు యూనిస్ తన కార్యకర్తలతో వైసిపిని వెలుగు తెలుగుదేశంలో చేరారు. ఆత్మకూరు మండల పరిధిలోని శ్రీపతిరావుపేట గ్రామానికి చెందిన గ్రామ ఉపసర్పంచ్ మధు యాదవ్, గ్రామ వాలంటరీ పెద్ద స్వామి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరారు. వైసిపి మైనార్టీ జిల్లా సెల్ అధ్యక్షుడి సోదరుడు రసూల్ బాష తన అనుచరులు 40 కుటుంబాలతో, ఆత్మకూరు మండలం చెందిన మాజీ ఎంపీటీసీ ముస్తఫా తన అనుచరులతో, ఇంద్రియేశ్వరం గ్రామానికి చెందిన గ్రామ పెద్దలు పెద్ద భూషణ పల్లె లింగన్న ఆధ్వర్యంలో పలువురు వైసిపి కార్యకర్తలు టిడిపిలో చేరారు. సిద్దాపురం గ్రామానికి చెందిన పీట్ల రుతమ్మ ఆధ్వర్యంలో వైసిపిని వదిలి 15 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ప్రతి ఒక్కరికీ ఆయన హామీ ఇచ్చారు. **చాగలమర్రి :** స్థానిక న్యూ ఎస్సీ కాలనీలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా ఆధ్వ ర్యంలో ఎస్సీ కాలనీ చెందిన పలువురు వైసీపీ నాయకుల లతో పాటు మరో 10 కుటుంబాలు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో బుధవారం టిడిపి పార్టీలో చేరారు. వీరందరికీ మాజీ మంత్రి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మాజీ మంత్రి మాట్లాడారు.



పార్టీలో చేరిన వారితో మాజీమంత్రి

ఘనంగా శ్రీరామనవమి

ప్రజాశక్తి - ఆత్మకూరు

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలంలో దేవస్థానం అనుబంధం దేవాలయమైన ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని రామాలయంలో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కార్యనిర్వహ ణాధికారి రవణమ్మ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామకృష్ణ సహాయకారి నిర్వహ ణాధికారి హరిదాసు అర్చకులు వేద పండితులు భక్తులు పాల్గొన్నారు. ఆలయం దక్షిణ మండల వీధిలో కళారాధన వేదికపై సంప్రదాయ నృత్య ప్రదర్శన నిర్వహించారు. **బేతంచర్ల పట్టణంలో** అమ్మవారి శాల, బయటి పేట గాడు బావి, నంద్యాల రోడ్డులో గల పలక చింతమాను ఆంజనేయ స్వామి, తదితర ప్రాంతాల్లో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, తదితరులు భోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కందగడ్డల మోహన్ రావు, శేషు మోహన్, వాసవి క్లబ్ జిల్లా కార్యదర్శి సతీష్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

బండి ఆత్మకూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలోఆలయ చైర్మన్ అవుటాల సుబ్బారెడ్డి, గ్రామ పెద్దలు మాజీ ఎంపిపి దేసు వెంకట్రాంరెడ్డి, దేసు సుంకిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుడు రామేశ్వర శర్మ ఆధ్వర్యంలోసీతారాముల కళ్యాణ మహెూత్సవం నిర్వహించారు. నూకల రమేష్ వారి భార్య సుజాత,సుబ్బరాయుడు వారి భార్య రస్మిత, ఆలయ చైర్మన్ ఔటాల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **శ్రీశైలం ప్రాజెక్ట్ :** సుండీపెంట కాలని యందు అతి పురాతన ఆలయం అయిన శ్రీ రామాలయం నందు వెలిసి వున్న శ్రీ సీతారాముల వారికి పద్మశాలి సంఘం అధ్యక్షుడు నారాయణ గారి నాగ శేషు ఆధ్వర్యంలో పద్మశాలి సంఘం తరుపున సీతారాముల వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు పూలు, పండ్లు అందజేశారు. దేవాలయ కమిటీ సభ్యులు మల్లికార్జున, రమేష్, చిన్న, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి, గడివేముల మండలాల్లో** అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రామలక్ష్మణ సీతలను ఉత్సవ విగ్రహాలను పురవీధుల గుండా తిప్పుతూ ఊరేగింపు నిర్వహించారు.



సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు

నిందితులను అరెస్టు చేయాలి

- ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవికుమార్

ప్రజాశక్తి - ఆదోని

కులం పేరుతో దూషించి, కట్టెలు, ఇనుప రాడుతో మాదిగ లక్ష్మన్నపై దాడి చేసి గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎరుకుల రవికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాదిగ లక్ష్మన్నను ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోని డివిజన్‌లో దళితులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని తెలిపారు. దాడులు జరగకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని బసరకోడులో దళితుడైన మాదిగ లక్ష్మన్నపై మంగళవారం రాత్రి దాడి చేశారని తెలిపారు. బాధితుని పరామర్శించి వివరాలు అడగగా సుమారు 11 మంది దాడి చేశారని బాధితుడు తెలిపారన్నారు. కౌలు భూమి విషయంలో మాట్లాడదామని ఇంటి నుంచి తీసుకెళ్లి యాదవ కులానికి చెందిన వెంకటేష్ సీన, సూరి, త్యాగరాజు, వీరేష్, ఉదయ్, క్రిష్టప్ప, రాజేష్ కట్టెలు, ఇనుపరాడుతో దాడి చేశారని చెప్పారు. పొలం విషయం ఏదైనా ఉంటే యజమానితో మాట్లాడాలని, కౌలుకు తీసుకున్న లక్ష్మన్నపై దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. దాడి జరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా పోలీసులు కనీసం వాంగ్మూలం కూడా తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. లక్ష్మన్నకు మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే ఎస్పీని కలిసి బాధితునికి న్యాయం జరిగేలా అండగా ఉంటామన్నారు. కేసు నమోదు చేయాలని ఆదోని రూరల్ సిఐ నిరంజన్ రెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా... స్పందించిన ఆయన వెంటనే నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని చెప్పారన్నారు. ఎంఆర్‌పిఎస్ టౌన్ కన్వీనర్ వన్నెల మణికంఠ, టౌన్ మాజీ అధ్యక్షులు జగన్, జిల్లా నాయకులు బండారి గిడ్డయ్య, జగన్నాథ్, మాదాసి మన్మోహన్, బండారి నాగరాజ్, కలుబావి రాజ్, దత్తు ఉన్నారు.



ఆస్పత్రిలో మాదిగ లక్ష్మన్నను పరామర్శిస్తున్న రవికుమార్



ఆలయంలో ఉన్న సత్యనారాయణమ్మ

సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా జగన్ పాలన

- వైసిపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమ్మ

ప్రజాశక్తి - మంత్రాలయం

పూలే, అంబేద్కర్ కలలు కన్న సమసమాజ నిర్మాణమే లక్ష్యంగా జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిందని వైసిపి జిల్లా అధ్యక్షులు సిత్ర సత్య నారాయణమ్మ, వైసిపి సీనియర్ నాయకులు గడ్డం రామకృష్ణ తెలిపారు. బుధవారం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం చేరుకున్న వారు విలేకరులతో మాట్లాడారు. వాలంటీరు వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలనతో ప్రతి ఇంటికీ పింఛన్లు అందించిన ఘనత జగన్‌కే దక్కిందని కొనియాడారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు, మాజీ జడ్‌పిటిసి కల్లూరు కురువ సుంకన్న, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పూజారి వెంకట సాయినాథ్ ఉన్నారు.



రాజీనామా పత్రాలు అందజేస్తున్న వాలంటీర్లు

వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలో 16 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. బుధవారం ఎంపిడిఒ రఘునాథ్ గుప్తాకు రాజీనామా పత్రాలను వాలంటీర్లు విజయ్, రామలక్ష్మి, మల్లి, హసి, బాషాతో పాటు మరో 12 మంది అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సిఎం కుర్చీలో జగన్‌ను, అసెంబ్లీలో మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాలనాగిరెడ్డిని చూడడమే తమ సంకల్పమని పేర్కొన్నారు.

మళ్లీ జగన్‌నే ముఖ్యమంత్రిని చేసుకుందాం

బుట్టా ప్రతుల్

ప్రజాశక్తి - నందవరం

సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగన్‌నే ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైసిపి యువ నాయకులు బుట్టా ప్రతుల్ తెలిపారు. బుధవారం మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో వైసిపి ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బుట్టా ప్రతుల్ మాట్లాడారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా తన తల్లి బుట్టా రేణుకను గెలిపించుకుంటే ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తారని తెలిపారు. మే 13న జరిగే పోలింగ్‌లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుకను, కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్యను గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్, బీసీ సెల్ నియోజకవర్గం నాయకులు విరుపాక్షిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పేట శ్రీనివాస్ రెడ్డి, చాంద్, సీనియర్ నాయకులు హాలహర్వి రామకోటి రెడ్డి, పొనకలదిన్నె నాగరాజు, సర్పంచి పురుషోత్తం రెడ్డి, శంకరప్ప, ప్రకాష్ రెడ్డి, డీలర్ రాముడు, చిన్న రాజప్ప, మారెప్ప, పెద్ద గాలెప్ప, బడేసాబ్, గోవిందు, పెద్ద రాజప్ప, ఓంకార్, చిన్న నరసింహులు, రాఘవ రెడ్డి పాల్గొన్నారు.



పచారం నిర్వహిస్తున్న బుట్టా ప్రతుల్



ప్రజలతో మాట్లాడుతున్న పోలీసులు

మండలంలో పోలీసు కవాతు

ప్రజాశక్తి - హోళగుంద

రానున్న ఎన్నికల దృష్ట్యా హోళగుంద ఎస్ఐ పెద్దయ్య నాయుడు సమక్షంలో బుధవారం పోలీసు కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాలు సులువాయి, సమ్మత గేరి, మునుమానుగుంది, చిన్నహేట, బొమ్మ గుండనహళ్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

ఉచితంగా మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - ఆదోని

ఫ్రెండ్స్ క్యాటరింగ్ మూడో వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆదోనిలో భీమాస్ కూడలిలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఫ్రెండ్స్ క్యాటరింగ్ ప్రొప్రయిటర్ కె.ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ... ఫంక్షన్లకే కాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్న సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సత్య, సాయితేజ, విజయ్, తరుణ్, చరణ్ పాల్గొన్నారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న సభ్యులు

పేదల జీవితాల్లో మార్పు కోసమే పోటీ

- జైభీమ్‌రావు భారత్ పార్టీ అభ్యర్థి రంగన్న

ప్రజాశక్తి - ఆదోని

నియోజకవర్గంలోని పేదల జీవితాల్లో మార్పు కోసమే ఈ ఎన్నికల్లో జై భీమ్ రావు భారత్ పార్టీ తరఫున ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని కల్లుపోతుల రంగన్న తెలిపారు. బుధవారం ఎమ్మిగనూరు రోడ్డులోని జెబి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 ఏళ్లుగా టిడిపిలో కీలకంగా వ్యవహ రించానని తెలిపారు. 1995 నుంచి 2002 వరకు డిస్ట్రిక్ కోఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్‌గా, డిసిఎంఎస్ సభ్యునిగా, 2000 నుంచి 2005వ సంవత్సరం వరకు కౌన్సిలర్‌గా బాధ్యతలు నిర్వర్తించానని చెప్పారు. ఈనెల 13న జై భీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరానన్నారు. ఆదోని నుంచి బరిలో దిగాలని తనకు అవకాశం కల్పించారన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తాను గెలిస్తే రోడ్ల వెడల్పు, ఫుట్‌పాత్ ఏర్పాటు, వాహనాలకు పార్కింగ్ స్థలం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణానికి కృషి చేస్తానని చెప్పారు. రాంజల చెరువులో పూడిక తొలగింపు, ఎస్ఎస్ ట్యాంకు పూరి స్థాయిలో మరమ్మతులు చేయిస్తానని తెలిపారు. జనాభాకను గుణంగా మరో తాగునీటి చెరువు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న రంగన్న

ఎస్సీ, ఎస్టీ కేసుపై డీఎస్పీ విచారణ

ప్రజాశక్తి - మంత్రాలయం

వాటర్ ట్యాంకు ద్వారా తాగునీటిని పట్టుకుంటున్న సమయంలో కులం పేరుతో దూషించి దాడి చేసిన ఘటనలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుపై డీఎస్పీ సీతారామయ్య విచారణ చేపట్టారు. బుధవారం మండలంలోని కలుదేవకుంట గ్రామానికి వెళ్లి ఫిర్యాదు దారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలుదేవకుంట గ్రామంలో ఈనెల 10న తాగునీటి విషయంపై కురువ హనుమంతు, కురువ సోమేష్, కురువ లక్ష్మీ, కాంత్, కురువ వేణులు బేగరి ఈరమ్మ, బేగరి మారెమ్మపై దాడికి పాల్పడినట్లు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. అందులో భాగంగానే ఎమ్మిగనూరు డీఎస్పీ విచారణ చేపట్టారు. తమకు భద్రత కల్పించాలని బాధితులు కోరగా... ఆందోళన చెందవద్దని, రక్షణ కల్పిస్తామని డీఎస్పీ తెలిపారు. దాడి జరిగిన సమయంలో సాక్ష్యుల ఆధారంగా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్ఐ గోపినాథ్, హెడ్ కానిస్టేబుళ్లు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు ఉన్నారు.



విచారణ చేపడుతున్న డీఎస్పీ

కిక్కిరిసిన రామాలయాలు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలో శ్రీరామనవమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కౌతాళం, రాజానగర్, కుమ్మలనూరు క్యాంపు, బదినేహాళ్ తదితర గ్రామాల్లో ఈ వేడుకలు నిర్వహించారు. శ్రీసీతారాముల కల్యాణ వైభవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. **చిప్పగిరి** మండలం నేమకల్లు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉదయమే స్వాముల వారికి అభిషేకం, సీతారామ కల్యాణం నిర్వహించారు. సీతారాముల దేవాలయంలో కల్యాణోత్సవం ఉట్టి పడేలా కల్యాణ పందిరి వేయించారు. సీతారామ విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేయించారు. గురువారం స్వాముల వారి కల్యాణ రథోత్సవం ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. **నందవరం** మండలం కనకవీడు, నందవరం, నాగలదిన్నె గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు కనులపండువగా సాగాయి. కనకవిడులో వైసిపి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కెఆర్.లక్ష్మికాంత్ రెడ్డి, నాగలదిన్నెలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మాధవరావు దేశాయ్, టిడిపి యువ నాయకులు గురురాజ్ దేశాయ్, రూప జగదీష్ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ష్త్రరాములవారి పల్లకి సేవ ఊరేగింపు చేస్తూ, భాజాభజంత్రీలతో ఊరేగించారు. శ్రీరామ దేవాలయాల్లో అన్నదానం ఏర్పాటు చేశారు. **పెద్దకడబూరు** మండలం మేకడోణ, పెద్దకడబూరు గ్రామాల్లో వెలసిన శ్రీసీతారాముల దేవాలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లోని ఆలయాల ప్రధాన అర్చకులు శేషగిరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీసీతారాముల కల్యాణోత్సవం వైభవంగా సాగింది. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్దకడబూరులోని శ్రీసీతారాముల దేవాలయం నుంచి శ్రీసీతారాముల చిత్రపటాన్ని గ్రామ వీధుల గుండా శ్రీఆంజనేయస్వామి దేవాలయం వరకు ఊరేగించారు. ఆలయ ధర్మకర్త రామలింగారెడ్డి, మాజీ విఆర్ఒ కృష్ణమూర్తి, మేకడోణలో వైసిపి నాయకులు నాగేంద్ర గౌడ్, యోగేంద్ర గౌడ్ పాల్గొన్నారు. **మంత్రాలయం**లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పండగ సందర్భంగా స్థానిక పాత ఊరులో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్ఛరణల మధ్య శ్రీఆంజనేయస్వామికి సుప్రభాత సేవ, విశేష పంచామృతాభిషేకం నిర్వహించి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ ఆవరణలో సీతారాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించి, సీతా కల్యాణం సందర్భంగా మాంగళ్య ధారణ చేశారు. అనంతరం సీతారాముల విగ్రహాలను పల్లకిలో ఉంచి గ్రామపురవీధుల్లో ఊరేగించారు. ఆలయ అర్చకులు రమణయ్య, భీమాచార్యులు, భాస్కరాచార్యులు, సూర్యనారాయణ చార్యులు, మధుసూధనా చార్యులు, శ్రీనివాస చార్యులు, సత్యన్న, వెంకటేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



కౌతాళంలో పూజలు చేస్తున్న భక్తులు



నందవరంలో పాల్గొన్న నాయకులు



పెద్దకడబూరు : పూజలు చేస్తున్న భక్తులు

ముజఫర్‌నగర్‌లో సిపిఎం ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం నాలుగోజోన్ 32వ వార్డు ముజపర్‌నగర్‌లో బుధవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు సిపిఎం అసెంబ్లీ అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ 6 లైన్లు తిరిగి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని తమను గెలిపించాలని డి.గౌస్‌దేశాయ్ అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రతిరోజు తాగునీరు కావాలన్నా, హంద్రీకి రక్షణ గోడలు కావాలన్నా, పేద, బడుగు, బలహీన , ఉద్యోగ, కార్మిక వర్గాల వారందరికీ మేలు జరగాలన్న సిపిఎం అభ్యర్థిని గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి ఎం. రాజశేఖర్ ,కె.వెంకట్రాముడు, కె .ప్రభాకర్, జి. ధనలక్ష్మి, రమణమ్మ ,ఎం.నాగరాజు, కె.సురేష్, ఇ. రామాంజనేయులు, ముక్తార్ , కార్యకర్తలు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో పాణ్యం సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్

ఇండియా కూటమి బలపరిచిన డి.గౌస్‌దేశాయ్‌ని గెలిపించండి

పాణ్యం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం అభ్యర్థి డి.గౌస్‌దేశాయ్‌ని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి కోరారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ ప్రాంతంలో ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలో పార్టీ కార్యదర్శి జమ్మన్న అధ్యక్షతన విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, పాణ్యం నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్, వీకర్ సెక్షన్ కాలనీ మాజీ కార్పొరేటర్ ఎన్. అలివేలు, ఐద్వా జిల్లా అధ్యక్షులు కె. .అరుణ, పార్టీ నగర కార్యదర్శి టి.రాముడు. ఆవాజ్ జిల్లా నాయకులు ఎస్.ఎక్బాల్ పాల్గొన్నారు. కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో దేశాన్ని అన్ని విధాలుగా దిగజార్చిన బిజెపిని ఓడించాలని బిజెపిని అన్ని విధాలుగా బలపరుస్తున్న పొత్తు పార్టీలను తొత్తు పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కల్లూరు అర్బన్ ప్రాంతం ఒకప్పుడు కర్నూలు నియోజకవర్గంలో కలిసి ఉండేదని, 2004 ఎన్నికల్లో సిపిఎం ఎమ్మెల్యేగా ఎం.ఎ.గఫూర్ గెలిచినందువలన కొంతవరకు రోడ్లు తాగు నీటి సమస్య పరిష్కారం అయిందని గుర్తు చేశారు. తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరు ప్రజల తాగునీటి సమస్య పరిష్కరించడంలో శ్రద్ధ చూపలేదని విమర్శించారు. అందుకే నేటికీ కల్లూరు అర్బన్ ప్రాంతంలో ఉండే ప్రజలకు రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయన్నారు. గఫూర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇచ్చిన ఇండ్ల స్థలాలు తప్ప ఏ ఒక్క పేదవాడికి కొత్తగా స్థలాలు ఇవ్వలేదని అన్నారు. 2024 ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరుస్తున్న సిపిఎం అభ్యర్థి డి. గౌస్ దేశాయ్‌ని గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యముతుందని అన్నారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం.భాస్కర్, పెయింటర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎస్.మాబాష, షరీఫ్, అబ్దుల్ దేశాయ్, ఖాజా, మా బాష, మద్దిలేటి , బసయ్య, సంజన, ప్రజాశక్తి శాఖ కార్యదర్శి జయలక్ష్మి, ఐద్వా నాయకురాలు కెఎస్ పద్మ, సుజాత అనసూయ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.


హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న తిక్కారెడ్డి, వీరభద్ర గౌడ్

19న ఆలూరులో చంద్రబాబు పర్యటన

- ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఆలూరు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19న ఆలూరులో పర్యటించనున్నారు. బుధవారం టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, టిడిపి ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతిలు ఏర్పాట్లను పరిశీలించారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో ఆలూరు శివారులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకొని అంబేద్కర్ కూడలిలో బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారని నాయకులు తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.

టిడిపిలోకి వైసిపి జిల్లా కార్యదర్శి రాంభీమ్ నాయుడు

ప్రజాశక్తి-ఆలూరు

వైసిపి జిల్లా కార్యదర్శి, ఆలూరు మాజీ జడ్‌పిటిసి రాంభీమ్‌నాయుడు టిడిపిలో చేరారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ఆలూరు అభ్యర్థి వీరభద్ర గౌడ్ సమక్షంలో ఆయనకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీరభద్ర గౌడ్ మాట్లాడారు. ఆలూరు నియోజకవర్గంలో టిడిపికి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున టిడిపిలో చేరుతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ఆలూరులో టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఆధ్వర్యంలో టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు.


రాంభీమ్ నాయుడును ఆహ్వానిస్తున్న వీరభద్ర గౌడ్

కర్నూలు కాంగ్రెస్ అభ్యర్థిగా జిలాని?

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్



కర్నూలు నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జిలానిబాష కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. కర్నూలు నగరంలో అత్యధికంగా ముస్లిం మైనార్టీ జనాభా ఉండడంతో ఆ వర్గంలోని వారికే సీటు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు కూడా ఉండడంతో జిలాని బాషను బరిలోకి దించనున్నారు.

సిపిఐ అభ్యర్థిని ఆదరించండి

ప్రజాశక్తి-పత్తికొండ

ఇండియా కూటమి అభ్యర్థులను ఆదరించి చట్టసభలకు పంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు విజ్ఞప్తి చేశారు. బుధవారం మండలంలోని నలకదొడ్డి గ్రామంలో ప్రజలను కలుసుకొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య, గిడ్డయ్య మాట్లాడుతూ వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గాన్ని పాలకులు అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. జిల్లాలో 106 చెరువులకు నీళ్ల నింపుతామని, పత్తికొండలో టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి అధికారం చేపట్టాక నెరవేర్చింది లేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేపట్టే ఇండియా కూటమి అభ్యర్థులను చట్టసభలకు పంపినట్లయితే, హంద్రీనీవా కింద ఉన్న కుడి, ఎడమ కాలువ పనులను పూర్తి చేసి పదివేల ఎకరాలకు సాగునీరు అదేవిధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. పత్తికొండ పరిసర సమీప ప్రాంతాలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీస వేతనం రూ.400 ఇచ్చే విధంగా కృషి చేస్తామని, తమకు మద్దతుగా నిలవాలని కోరారు. సిపిఐ అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి విజయశేఖర్

నామినేషన్లు ప్రశాంతంగా నిర్వహించాలి

డిఎస్‌పి విజయ శేఖర్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరంలో నామినేషన్ల ప్రక్రియను ప్రారంభించడానికి అభ్యర్థులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కర్నూలు డిఎస్‌పి విజయ శేఖర్ అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో కర్నూలు సబ్ డివిజన్ పరిధిలోని పలు స్టేషన్ల సిఐలతో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు నగర పరిధిలో నామినేషన్ కేంద్రాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆర్‌డిఒ కార్యాలయం మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్లను వేసుకొని ఎందుకు ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు చేసిందన్నారు.

నామినేషన్ల సార్ సందర్భంగా అభ్యర్థులు ప్రశాంతంగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రశాంతతకు ఎవరైనా ఇబ్బంది కలిగిస్తే అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు తగిన ఏర్పాట్లను పూర్తి చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐలు మురళీధర్ రెడ్డి, ఇంతియాజ్, శంకరయ్య, శ్రీధర్, కిరణ్ కుమార్, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రీదేవి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-పత్తికొండ

వైసిపి ప్రభుత్వం రెండోసారి అధికారం చేపట్టిన వెంటనే గ్రామీణ ప్రాంతాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం పత్తికొండ మండలం దేవనబండ గ్రామంలో గ్రామ సర్పంచి ప్రవీణరెడ్డి గాంధీ రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి ఇంటింటికి తిరిగి ప్రచార కరపత్రాలను అందజేశారు. అవ్వ తాతలను కలిసి పింఛను, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో వైసిపి ప్రభుత్వం మరిన్ని పథకాలను ప్రవేశపెడుతుందని మీ మద్దతు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు వైసిపి అధికార ప్రతినిధి శ్రీరంగడు , మండల కన్వీనర్ కారం నాగరాజు, చందోలు సర్పంచి శ్రీరాములు, వైసిపి నాయకులు నాగరాజు, కేశవరెడ్డి పాల్గొన్నారు..


వైసిపి మేనిఫెస్టో వివరిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి

సెలవుల్లోనూ పన్ను వసూలు కౌంటర్లు

రెవిన్యూ ఆఫీసర్ కెఎండి జునైద్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాలు సెలవు రోజుల్లోనూ పనిచేస్తాయని కార్పొరేషన్ రెవిన్యూ ఆఫీసర్ కెఎండి.జునైద్ , మేనేజర్ చిన్నరాముడు తెలిపారు. ఈ నెలాఖరులోపు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఏకమొత్తంగా చెల్లించిన పన్నుదారులు 5 శాతం రాయితీ పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బుధవారం సెలవు రోజున నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్ను వసూలు కేంద్రాలలో రూ.18.60 లక్షలు ఆస్తి పన్ను , రూ.1.46 లక్షలు కుళాయి పన్ను వసూలు అయిందని రెవిన్యూ తెలిపారు.